# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 266 (కాంప్లిమెంటరీ కాపీ) 29-6 - 2024 పేజీలు : 12

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## కాంగ్రెస్ లో చేరిన చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య.



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్ /ఢిల్లీ

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే కాలె యాదయ్య.కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



న్యూఢిల్లీలో భారతరత్న, మాజీ ప్రధానిపీవీనరసింహారావుజయంతిసందర్భంగావారిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు,మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యేఉత్తమ్‌పద్మావతి

## టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో పెరిగిన ఉత్తీర్ణత...



### మరో 4 రోజుల్లో మార్కుల మెమోలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

జూన్ 18న వెలువరించిన సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ పరీక్షల లో (59 శాతం) ఉత్తీర్ణత పొందారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో 42.54 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పబ్లిక్ పరీక్షలు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ కలిపి ఫస్టియర్‌లో 80 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు ఇంటర్‌బోర్డువెల్లడించింది.సమాధాన పత్రాల రీవెరిఫికేషన్‌కు జూన్ 28 నుంచి జులై 4 వరకు దరఖాస్తు చేసుకోవడానికి ఇంటర్ బోర్డు అవకాశం ఇచ్చింది. ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించాలని స్పష్టం చేసింది. జులై ఒకటి నుంచి షార్ట్ మెమోలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించింది.

## 89 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసిన టీమిండియా

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

భారతమహిళలజట్టుచరిత్రసృష్టించింది.దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆటలో 4 వికెట్లు కోల్పోయి 525 పరుగులు చేసింది. దీంతో మహిళా క్రికెట్ చరిత్రలో తొలి రోజు ఆటలో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా నిలిచింది. ఇంగ్లండ్ 1935లో చేసిన 431/4 ఇప్పటివరకు అత్యధిక స్కోరు. 89 ఏళ్ల రికార్డును ఇప్పుడు టీమిండియా బ్రేక్ చేసింది.



## కాంగ్రెస్ ఖాతాలోకి డీసీసీబీ చైర్మెన్ పీఠం....



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

నల్గొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిపైనెగ్గినఅవిశ్వాసం...అవిశ్వాసానికిమద్దతుతెలిపిన15మంది డైరక్టర్లు.త్వరలోనే చైర్మన్ ఎన్నిక.నూతన ఛైర్మెన్ గా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రధాన అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకోనున్న డైరెక్టర్లు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



### నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని పీవీ ఘాట్ లో పూర్వ ప్రధాని స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పీవీ నరసింహారావు సంస్కరణలు అమలు చేయకపోయుంటే దేశం ఇవాళ ఈ స్థితిలో ఉండేది కాదన్నారు. భారతదేశ చరిత్ర ఉన్నంతకాలం పివి చరిత్ర నిలిచి ఉంటుందన్నారు. పీవీ నరసింహారావు గొప్ప సంస్కరణల శీలి అన్నారు.ఆయన మేధావి కాబట్టే అద్భుతమైన పాలన అందించారన్నారు.స్థిత ప్రజ్ఞుడు బహుభాషా కోవిదుడు నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పూర్వ ప్రధాని పివి నరసింహారావు ఆశయాలు సాధించాలన్నారు.

## ఎమ్మెల్సీ కవితతో మాజీ మంత్రి హరీష్ రావు భేటీ



ప్రజా గొంతుక/ ఢిల్లీ /హైదరాబాద్

జూన్ 28 న్యూఢిల్లీ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు4 ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టు అయి తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో శుక్రవారం ఉదయం ఆయన భేటీ అయ్యారు. ములాఖాత్ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండమని ఆయన కవితను సూచించారు.

## అమెరికా, కెనడా నిపుణులను రప్పిస్తున్నాం: సీఎం చంద్రబాబు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

పోలవరం ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మతు ఇంకా కష్టమైన పనిగా మారిందని సీఎం చంద్రబాబు అన్నారు. తాము పడిన శ్రమను జగన్ వృథా చేశారని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతుల కోసం అమెరికా, కెనడా నుంచి నిపుణులను రప్పిస్తున్నామని, వారు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలవరాన్ని ఎంతకాలంలో బాగు చేయొచ్చో నిపుణులే చెప్పాల్సి ఉందన్నారు. ఇటీవల ప్రాజెక్టును చూసి కళ్ల వెంట నీళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సిఎం రేవంత్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ /హైదరాబాద్

రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్‌లో అగ్నిప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని కలెక్టర్‌కు ఆదేశమిచ్చారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ, కార్మిక, పరిశ్రమల శాఖలు, వైద్య బృందాలు ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. కాగా, ఓ కంపెనీలో కంప్రెషర్ పేలడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

## కొడుకు కోసం.. ఆటో నడుపుతున్న 55 ఏళ్ల కన్న తల్లి



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

కొడుకు కోసం.. ఆటో నడుపుతున్న 55 ఏళ్ల కన్న తల్లి

మనవళ్లు, మనవరాళ్లతో ఉండాల్సిన సమయంలో జీవనోపాధికోసం ఆటో నడుపుతూ తన జీవితాన్ని కొనసాగిస్తుంది కరీంనగర్ జిల్లా కొత్తపెల్లికి చెందిన ఉమా. తన భర్త కాలం చేయడంతో భర్త వృత్తినే తన వృత్తిగా మలుచుకుంది. 55 ఏళ్ళ వయసులో కూడా ప్రతిరోజు ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుంది. ఆటోలు ఎక్కువ కావడంతో గిరాకీ తక్కువగా అవుతుందన్నారు. బిడ్డకు, కొడుకుకు పెళ్ళై పిల్లలు ఉన్నారని తెలిపింది. కొడుకు కిడ్నీలు ఖరాబ్ అవడంతో అటు నడుపుకుంటున్నానని కన్నీటి పర్యంతమైంది.

## కొండగట్టుకు ఆంధ్ర డిప్యూట సీఎం రాక

### కొండగట్టులో భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

కొండగట్టులో భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం జగిత్యాల జిల్లా కొండగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి వస్తున్న సందర్భంగా చేయవలసిన భద్రత ఏర్పట్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం కొండగట్టులో ఏర్పాటు చేసిన ఔట్ పోస్టును సందర్శించి సిసి కెమెరాలు పనితీరును పరిశీలించారు. జిల్లా ఎస్పీ వెంట డిఎస్పీ రఘు చందర్, సిఐ రవి, ఎస్ఐ రహీం ఉన్నారు.

## రుణమాఫీపై 4 రోజుల్లో మార్గదర్శకాలు విడుదల

ప్రజా గొంతుక న్యూస్/ దిల్లీ:తెలంగాణలో రుణమాఫీపై 4 రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2లక్షల వరకే రుణమాఫీ చేస్తామని, దీనికి రేషన్ కార్డు ప్రమాణికం కాదని వెల్లడించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ పెట్టిన రెండ్రోజుల తర్వాత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టి పెడతామని సీఎం రేవంత్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పథకం కోసం ఆర్టీసీకి ప్రతి నెలా రూ. 350 కోట్లకుపైగా ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంకి భారీ స్పందన

18 రకాల కుల వృత్తుల చేతి వృత్తి కళాకారుల సంక్షేమానికై పథకం

పెద్దపులి నాగారం గ్రామంలో పెద్ద ఎత్తున అప్లై చేసుకున్న గ్రామస్తులు

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్ 28 (చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద 18 రకాల ల వృత్తి చేతి వృత్తి కళాకారుల సంక్షేమ ఇతర అర్హత కలిగిన వారందరూ కూడా పెద్ద సంఖ్యలో వచ్చి అప్లై చేసుకోవడం జరుగుతుంది ఈ యొక్క పథకాన్ని గ్రామస్తులందరూ కూడా ఉపయోగించుకోవాలని అధికారులు తెలియజేస్తున్నారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడి కి అభినందనలు



ప్రజా గొంతుక ప్రతినిధి//వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ను ఇటీవల ములుగు భద్రాద్రి జిల్లాల్లో రెండు అవార్డ్స్ వచ్చిన సందర్భంగా ఈరోజు ఎటునాగారంలోని ఐటిడిఓ గెస్ట్ హౌస్ లో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడును.గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సన్మానించి ములుగు జిల్లాలోని అనేక కార్యక్రమాలు చేసి రక్తదాన శిబిరాలు పెట్టి ఏంతో మందికి రక్తం ఇప్పించినందుకూ అభినందిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేయవలసిందిగా కోరుతూ సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు గారు మైనార్టీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్ ఖాన్. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు

## షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి, చెక్కుల పంపిణీ

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్ 28 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,.. ఈరోజు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చెక్కులును,..అదేవిధంగా జల్పల్లి మున్సిపాలిటీలో 46 కల్యాణ లక్ష్మి, షాదీ, ముబారక్ చెక్కుల ను పంపిణీ చేయడం జరిగిందని అంతేకాకుండా ఇప్పుడు పంపిణీ చేసిన లబ్ధిదారులకు కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా వారికి తులం బంగారం కచ్చితంగా అందరికీ అందే విధంగా చూడాలని తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల కంటే ముందు గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గము మౌలిక సదుపాయాల నిమిత్తం స్పెషల్ ఫండ్ మంజూరు చేయడం జరిగిందని ఎన్నికల కోడ్ ఉన్నందున ఆ యొక్క పనులు ప్రారంభించలేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ యొక్క ఫండ్ ను రద్దు చేసిందని, ఆ యొక్క రద్దు చేసిన 250 కోట్లకు నిధులకు ఇంకో 25%వా% కలిపి 500 కోట్లు మంజూరు చేయవలసిందిగా, ఇది రాజకీయ విమర్శ కాదు,.. అభివృద్ధిని అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి ని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు కోఆప్షన్ సభ్యులు, మరియు జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా మారగోని



భువనగిరి జూన్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి

హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మారగోని శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు,గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డికి, నియామకానికి సహకరించిన సౌత్ ఇండియా చైర్మన్ రావులపల్లి తిరుపతయ్య, తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికాల మాధవి, ఎండి. సమిమ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పోరాడుతానని తెలిపారు.

## పూర్వం నుండి గ్రామ కంఠంలో ఉన్న స్థలాలకు, గృహాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దు...

-ఎమ్మెల్యేకు కోల రవీందర్ ముదిరాజ్ వినతి.



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోగల సుమారు ఐదు శివారు గ్రామలలో గ్రామ కంఠంలో ఉన్న ఇండ్లు, ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దని సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ శివారు గ్రామ ప్రజలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ...జిహెచ్ఎంసి పరిధిలోగ వందలాది గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా పోయాయని అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోగల సుమారు ఐదు శివారు గ్రామలు కూడాసరియైన అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. అంతేకాకుండా ఇక్కడ నివసిస్తున్న వారియొక్క మరణించిన తాతలు తండ్రుల పేరున ఉన్న ఇండ్లు, ఇండ్ల స్థలాలు తమ పేరునరిజిస్ట్రేషన్ కాకపోవడం కారణం వలన ఇప్పటివరకు మరణించిన వారిపేరుమీదనే పన్నులు చెల్లిస్తున్నామన్నారు. తాము ఇక్కడి స్థలాలలో నిర్మాణాలు చేపట్టేందుకు జిహెచ్ఎంసి,పురపాలక సంఘాలు మరియు కార్పోరేషన్లు కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని వాపోయారు. అంతేకాకుండా ఇక్కడి రెవెన్యూ అధికారులు గ్రామ కంఠ ధ్రువీకరణ పత్రాలుగానీ, కుటుంబ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాలు కానీ ఇవ్వడం లేదని అన్నారు. ఇక్కడి ఇండ్లు ఇండ్ల స్థలాలకు బ్యాంకువారు రుణాలు ఇవ్వడంలేదని,రిజిస్ట్రేషన్ శాఖ వారు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తాము ఇండ్లు నిర్మించుకునేందుకు అధిక వడ్డీతో ప్రైవేటు అప్పులు తీసుకొని,లేదా ఉన్న నాలుగైదు గుంటల భూమిని అమ్ముకొని ఇండ్లు నిర్మించుకుంటే జిహెచ్ఎంసి వారు 100 శాతం ఇంటి పన్ను అధికంగా వేస్తున్నారని వాపోయ్యారు. కాబట్టి ఇక్కడి ఇండ్లు,ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి శివారు గ్రామ ప్రజలకు మేలు చేయాలని కోల రవీందర్ ముదిరాజ్ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి కిషన్ రావు, బుచ్చిరెడ్డి,, సంబంధిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణిత గడువులోగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు...



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెండింగ్ ధరణి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

ప్రజా గొంతుక కాల్వ శ్రీరాంపూర్ :

నిర్ణిత గడువులోగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు, తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జీఎల్ఎం లోని కులం, లింగం, తండ్రి పేరు మార్పు, టిఎం 33 మాడ్యూల్, ప్రభుత్వం సేకరించిన భూముల్లో సమస్యలు,పట్టాదార్ పాస్ పుస్తకం లేకుండా నాలా మార్పు, భూ సమస్యల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల నిర్ణిత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులు, వారు సమర్పించే డాక్యుమెంట్లు, రికార్డులతో ధ్రువీకరణ చేసి పరిష్కరించాలని, ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులు తిరస్కరించే సమయంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియ జేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ తహసీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి ద్వారా 150000రు" చెక్కును అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం //జూన్ 28 (చిక్కిరి శ్రీకాంత్)

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేసిన మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ కు చెందిన శ్రీమతి. ఎం .చంద్రకళ భర్త శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కొరకు ఆర్థిక స్తోమత లేక మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని స్థానిక ప్రజా ప్రతినిధులు ద్వారా అభ్యర్థించగా సబితా ఇంద్రారెడ్డి 1,50,000/- అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్ఓసి మంజూరు చేయించి ఆ చెక్కుని ఈరోజు లబ్ధిదారుల కుటుంబ సభ్యులుకు అందజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ. ఇబ్రామ్ శేఖర్ , బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థిత ప్రజ్ఞుడు, బహుభాషాకోవిదుడు,





నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పూర్వ ప్రధానమంత్రి భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ...దేశం అపూర్వమైన ఆర్థిక మందగమనాన్ని చూస్తున్న సమయంలో ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా పివిఎన్ రావు ఎంచుకున్నారు. నరసింహారావు-మన్మోహన్ సింగ్ ద్వయం విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చింది. మరియు సరళీకరణను అత్యంత ప్రభావవంతమైన పద్ధతిలో ప్రవేశపెట్టింది, ఇది భారతదేశంలో అన్ని రంగాలలో శ్రేయస్సు మరియు అభివృద్ధిని తీసుకువచ్చిందని తన సాహసోపేత ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని సుసంపన్నం మరియు స్వావలంబన పథంలో నడిపించిన మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు దార్శనికుడని భారతదేశ ఆర్థిక పరివర్తన మరియు దేశ నిర్మాణానికి ఆయన చేసిన విపరీతమైన సహకారం ఎల్లప్పుడూ గౌరవించబడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పత్తేపరపు సంగయ్య సంపసాల రామకృష్ణ మధిర పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు మాగం ప్రసాద్ మైలవరపు చక్రి ఆవుల శీను మొదలగు వారు పాల్గొన్నారు.

## అఖిలభారత యాదవ సంఘ భవనం ప్రారంభం

ప్రజగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

కోరపల్లి గ్రామ అఖిలభారత యాదవ్ మహాసభ సంఘం అధ్యక్షులు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యక్షులు గిరివేన శంకర్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు మరియు గ్రామ యాదవ కులస్తులందరి సమక్షంలో జిల్లా అధ్యక్షులు నాగారపు సత్యనారాయణ యాదవ్




మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గం చేతుల మీదుగా అఖిలభారత యాదవ మహాసభ సంఘం ఆఫీసును ప్రారంభం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, గ్రామ ఎంపీటీసీ మరియు యాదవ కులపెద్దలు, యాదవ్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఆకస్మిక తనిఖీ చేసిన ఖాజీపేట్ ఏ సి పీ తిరుమల్

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి



శుక్రవారం కాజీపేట ఏసిపి తిరుమల్ వంగర పోలీస్ స్టేషన్ అకస్మికతనికి చేశారు ఇట్టి తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ ఎస్సై రూము స్టాఫ్ రూమ్, రైటర్ రూము, రికార్డు రూమ్స్ ,మరియు బాత్రూమ్స్ అన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సన్నిహిత జనరల్ డైరీ,కేడి,డీసి, రౌడీ షీట్స్, అన్ని రికార్డ్స్ పరిశీలించి సూచనలు ఇచ్చారు .మరియు పోలీస్ స్టేషన్లో ఉన్న సీసీ కెమెరాలు అన్ని పనిచేస్తున్నవా లేదా అని తనిఖీ చేయడం జరిగినది. సిబ్బందితో మాట్లాడి డ్యూటీ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి ప్రజల దరఖాస్తుదారుల మంచిగా రిసీవ్ చేసుకుని సరైన న్యాయం చేయగలరని, ప్రతి దరఖాస్తుదారుని సమస్యను తత్వరలో పరిష్కరించవలెను. ప్రజల సమస్యలు మన సమస్యలుగా అనుకోని తగు న్యాయం చేయవలెను. దరఖాస్తుదారులను ఎక్కువ రోజులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పకూడదు.అవసరమైన వాటికి చట్టపరంగా కేసులు నమోదు చేయవలెను. ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలని సూచించడం జరిగినది. సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగతమైన సమస్యలు, కుటుంబ సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగినది. సిబ్బంది శాఖ పరమైన సమస్యలు గానీ, శాఖ పరంగా రావాల్సిన లావాదేవీలు గాని ఉంటే తెలియపరచాలని ఇట్టి ఆకస్మిక తనిఖీలు చేసిన ఏసీపి కాజీపేట గారి వెంట ఎలుకతుర్తి సీఐ,ప్రవీణ్ ఎస్సై వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంద శాతం గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపెల్లి :




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వంద శాతం గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని శ్రీరాంపూర్, కూనారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు .

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, ల్యాబరేటరిలను పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వివిధ సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు నమోదవుతున్న ఔట్ పేషెంట్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, పోషకలోపం ఉన్న పిల్లల కేసులు, ఎన్.సి.డి. సర్వే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

కూనారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జూన్ మాసంలో 20 మంది గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, 10 మంది గర్భిణీ స్త్రీల ప్రసవాలు నిర్వహించామని, 7 మంది పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తున్నామని వైద్యాధికారి తెలిపారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్, చెక్ అప్ వంద శాతం జరిగేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి రోజు జరుగుతున్న ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో చికిత్స అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృపా బాయి, కూనారం వైద్యాధికారి డాక్టర్ భావన, శ్రీరాంపూర్ వైద్యాధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుని ఆశీర్వదించిన సబితా ఇంద్రారెడ్డి



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం

రాజేంద్రనగర్ నియోజకవర్గం యువ నాయకుడు రాఘవేందర్ రెడ్డి కుమారుడి మొదటి జన్మదిన సందర్భంగా,.. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.. సబితమ్మ చిన్న బాబునఆప్యాయంగాఎత్తుకొనిఆశీర్వదించిన రు.

## ప్రవేట్ సంస్థల స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు



ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి

భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలను మూసివేయకుండా భావితరాలకు పాఠశాల ఉపయోగపడే విధంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సంఖ్యను పెంచడం, కోసం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో గ్రామస్తులు, యువజన అంతా కలిసి ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రైవేట్ సంస్థల స్కూల్ బస్సులను అడ్డుకున్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, రాబోయే రోజులలో కొత్తకొండలోని ప్రభుత్వ పాఠశాల మూసివేసే పరిస్థితి వస్తుందని, ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకొని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసించిన ఎందరో విద్యార్థులు ప్రస్తుతం అన్ని రంగాలలో ఉద్యోగాలు సాధించి, సేవలందిస్తున్నారని తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## హుజూరాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులకు ద్రోహం చేసిన పాడి కౌశిక్ రెడ్డి.




జర్నలిస్టుల పేరుతో తన అనుచరులకు, అనర్హులకు ఇండ్ల స్థలాలను కేటాయించిన కౌశిక్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్// జమ్మికుంట టౌన్

జర్నలిస్టు కానీ అనర్హులకు తన అనుచరులకు జర్నలిస్టుల పేరుతో ఇల్లు, ఇళ్ల స్థలాలు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేటాయించారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భానుచందర్ అన్నారు. శుక్రవారం రోజున టి డబ్ల్యూ ఎఫ్ జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నియోజవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల.యోహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భానుచందర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు పునఃప్రారంభం సౌకర్యం వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. స్థానికంగా హుజురాబాద్ నియోజకవర్గం లో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మోసం చేశారని దీనిపైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ విచారణ చేపట్టి అర్హులైన వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు. సౌడమల్ల యోహాన్, అరికెళ్ల భానుచందర్, ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఏబూషి సంపత్, ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, పెద్ది సంతోష్, కొప్పుల శ్రీరామ్, రవికృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నుంచి సూరేపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలి



భువనగిరి జూన్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి నుంచి సురేపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్టీ సెల్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి అన్నారు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గత రెండు నెలల నుంచి సురేపల్లి గ్రామానికి బస్సు రావడం లేదు మొన్నటి వరకు వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురి కాలేదు, కానీ జూన్ 12 నుంచి పాఠశాలలు కళాశాలలు తెరవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అని ఆయన అన్నారు. ప్రైవేట్ ఆటోలలో ఇతర వాహనాల ద్వారా విద్యాలయానికి వెళ్తున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి కంట్రోలర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా త్వరలోనే బస్సు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి , మురళి, ప్రభాకర్, నవీన్ ,మహేందర్ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బిట్టుపల్లి సబ్ స్టేషన్ కు లైన్మెన్ ఉన్నటా లేనట్టా......




ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 28

మంథని మండలంలోని బిట్టుపల్లి సబ్ స్టేషన్ లో చిన్న గాలికైన చిన్న వర్షానికైనా కరెంటు ఉండడం లేదు ఆ ఆ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రజలు లైన్మెన్ కు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తకపోవడం ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టడం జరిగిందని ఆ సబ్ స్టేషన్ లోని ప్రజలు వాపోయారు. 21 జూన్ శుక్రవారం రాత్రి 11 గంటలకు కరెంటు పోయి మరునాడు 22 జూన్ ఉదయం 9 గంటలకు కరెంటు వచ్చింది 22 జూన్ రాత్రి పది గంటల నుండి 23 జూన్ తెల్లవారుజామున 5 గంటలకు కరెంటు వచ్చింది దీనిపై లైన్మెన్ కు ఫోన్ చేస్తే సకాలంలో స్పందించడం లేదు. 27 జూన్ రాత్రి 9 గంటల నుండి కరెంటు లేదు పక్క గ్రామమైన ఎక్లాస్పూర్ లో కరెంటు ఉంది దీని గురించి లైన్మెన్ అడగగా 33 కెవి మరమ్మత్తులు ఉన్నాయి అందుకే కరెంటు ఆగడం లేదు అని లైన్మెన్ చెప్పడం విడ్డూరం . లైన్మెన్ ఆ సబ్ స్టేషన్ పరిధి నాకు సగం ఇంకో లైన్మెన్ కు సగం అని చెప్పడం విడ్డూరం ఈ సబ్ స్టేషన్ పరిధిలోని లైన్మెన్ ఉన్నాడా లేడా అని ఆ సబ్ స్టేషన్ పరిధి గ్రామ ప్రజలు అడుగుతున్నారు. బిట్టుపల్లి సబ్ స్టేషన్ కు మొబైల్ నెంబర్ కూడా లేదు ఎవరికి ఫోన్ చేయడం తెలవడం లేదని సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలు తెలిపారు. ఆ సబ్ స్టేషన్ గ్రామ ప్రజలు పొద్దంతా కూలీ నాలీ చేసుకుని రాత్రి కాస్తంత విశ్రాంతి తీసుకుందామంటే కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్నారు. అసలే వర్షాకాలం పురుగు దోమలకు విషపురుగులకు భయపడుతూ కాలం ఎలా గడవాలని ఆ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలు వాపోతున్నారు దీనిపై కరెంట్ ఏఈ స్పందించి రాత్రి వేళలో కరెంటు పోకుండా చర్యలు తీసుకోవాలని బిట్టుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలు కోరుతున్నారు నెల్లిపల్లి గ్రామ ప్రజలు మాకు మంథని సబ్ స్టేషన్ నుండి కరెంటు వచ్చినప్పుడు ఇలాంటి సమస్య ఎప్పుడు రాలేదని మా గ్రామానికి బిట్టుపల్లి సబ్ స్టేషన్ కాకుండా మంథని సబ్ స్టేషన్ నుండి నెల్లి పల్లె గ్రామానికి కరెంటు ఇవ్వగలరని గ్రామ ప్రజలు తెలిపారు




# క్రిమినల్ మేజర్ చట్టాలు రద్దు చేయాలి

భువనగిరి జూన్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి

జులై రెండు నుండి అమలయే.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే నూతన క్రిమినల్ మేజర్ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ భువనగిరి బార్ అసోసియేషన్ ముందు నిరసన తెలిపిన న్యాయవాదులు ఈ కార్యక్రమంలో బబ్బురి హరినాథ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి ఐలూ జిల్లా అధ్యక్షులు. గజ్జల రవీందర్ రెడ్డి గోదా వెంకటేశ్వర్లు బొబ్బల కేశవరెడ్డి బొల్లెపల్లి కుమార్ ఐలూరు జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మ వెంకటేష్ సురగంటి జంగారెడ్డి జి లింగం సురేష్ చింతల రాజు తదితరులు పాల్గొన్నారు



## చర్ల మండలంలో ఘనంగా పీవీ. నర్సింహా రావు జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కార్యాలయం లో పీవీ. నర్సింహా రావు చిత్ర పటానికి,వారి 103వ జయంతిని పురస్కరించుకొని పూలమాల తో నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మడకం పద్మ గారు, సీనియర్ నాయకులు ఇర్ప శ్రీను. ఆవుల పుల్లారావు సత్యం పోసాని సోమరాజు పుసామ్ మచ్చ వెంకటేశ్వర్లు రవి,ముత్యాలు, సుధాకర్, రాజా , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తా

-ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ...

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 126- జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ - బి సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను కలిసి కాలనీలో సీసీ రోడ్డు పనులను చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామని తెలియజేశారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కాలనీలను, మురికి వాడాలను రాజకీయాలకు అతీతంగా "మన ప్రాంత అభివృద్ధి - మన అభివృద్ధి" అనే ఒకే ఒక నినాదంతో అభివృద్ధి చేశామని ఇందులో భాగంగా మైసమ్మ నగర్ లో దాదాపు అన్ని అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు మిగిలిపోయినట్లయితే త్వరలోనే చేపడతామన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ బొడ్రాయి (నాభిశిల) గ్రామదేవత పునః ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే ను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మైసమ్మ నగర్ ఏ అండ్ బి బ్లాక్ అధ్యక్షులు బ్రహ్మానందం చారి, పిల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు ముఖేష్ నేత, బండారు రవీందర్ రెడ్డి, కోశాధికారి జమేదార్ సంతోష్, కమిటీ సభ్యులు పాపిరెడ్డి, కే రాములు, రమేష్ .అప్పారెడ్డి, నరేష్ కుమార్, రాజిరెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఐ రాజు వర్మ ఎస్ఐ నర్సిరెడ్డి గ్రంథాలయం కు ఇన్వర్టర్ బ్యాటరీ వితరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం శాఖా గ్రంథాలయం కు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సిఐ రాజు వర్మ ఎస్ఐ నర్సిరెడ్డి రోజు కరెంటు పోతున్నందున, చదువుకునే విద్యార్థు ల విన్నపం మేరకు.ఇన్వర్టర్ మరియు బ్యాటరీ వితరణ చేయడం జరిగింది. దీనికి శాఖా గ్రంథాలయం చర్ల తరఫున చదువుకున్న విద్యార్థుల తరఫున అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ రాజు వర్మ.ఎస్ఐ నర్సిరెడ్డి విద్యార్థులు, కానిస్టేబుల్స్, గ్రంథపాలకుడు చుక్కబొట్ల వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# డిండి (గుండ్లపల్లి) మండల పరిధిలో ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి ఆయకట్ట ప్రాంతానికి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, ప్రాజెక్టు అధికారి ఈ ఈ శ్రీధర్ రావు తో కలిసి నీటిని విడుదల చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక జూన్ 28 డివిజన్ ప్రతినిధి దేవరకొండ జిల్లా నల్గొండ





ఎమ్మెలేమాట్లాడుతూ:వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రకారం రైతు రుణమాఫీపై ఇప్పటితేమోదం తెలిపింది.వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ విధానం.మాట ఇస్తే మడమ తిప్పని నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే,రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మాట ఇస్తే అది శాసనం..ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వం 11డిసెంబర్ 2018 వరకు కటాఫ్ తేదీతో రుణమాఫీ చేసింది.మా ప్రభుత్వం 12డిసెంబర్ 2018 నుంచి 9డిసెంబర్ 2023 మధ్యకాలంలో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది.రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరమవుతోంది. అయినప్పటికీ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించింది.రైతు భరోసాపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి..రోడ్లు, కొండలు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు, ధనికులకు రైతు భరోసా ఇస్తున్నారని చర్చ జరుగుతోంది.అందుకే రైతు భరోసాను పారదర్శకంగా అందించేందుకు, నిజమైన రైతులకు భరోసాను అందించేందుకు ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించడం జరిగింది.జూలై 15లోగా కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది.ఈ నివేదికను శాసనసభలో పవేశపెట్టి అందరి సూచనలతో పారదర్శకంగా రైతు భరోసా అమలు చేస్తాం.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



బదిలీపై వెళుతున్న ఎంజెపి గురుకుల ప్రిన్సిపాల్, అకౌంటెంట్ కు ఘన సన్మానం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం మల్కాపూర్ శివారులోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రశ్మిత నిజామాబాద్ జిల్లాకు,అకౌంటెంట్ మొగులప్ప కొడంగల్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా శుక్రవారం గురుకులం అధ్యాపకులు,సిబ్బంది శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలోగురుకులంఅధ్యాపకులుశ్రీకాంత్,అన్వర్,విజయలక్ష్మి,శంకర్,జనార్ధన్,నరేష్,సంతుసింగ్,అంజిలయ్య,అంజనేయులు,శ్రీనివాస్,మహిపాల్,రాములు,కవిత,ప్రతిభా,అనూష,కవిత,అటెండర్లు శ్రీను,బాబయ్య,వాచ్ మెన్లు సాయిలు,శ్రీను,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబానికి ఎల్ఓసీ అదజేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 130 డివిజన్ సుభాష్ నగర్ ఉషోదయ టవర్స్ నివస్తులైన సత్యనారాయణ కుమారుడు సుదీప్ గత కొన్నిరోజులుగా గుండె అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేకపోవటంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- రూ. ముఖ్యమంత్రి సహాయ నిధి - ఎల్ఓసీ ని మంజూరి చేయించారు. రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసీ మంజూరి పత్రాలను సత్యనారాయణ కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, మాజీ కౌన్సిలర్ రషీద్, సిద్దయ్య, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, గాదె వినోద్, ఎండీ రజాక్, అమెర్, దినేష్, సంపంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో పర్మినెంట్ ఎం.ఈ.ఓ ని నియమించాలి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో చర్ల మండలానికి పర్మినెంట్ ఎంఈఓ నియమించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండాచరణ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో పర్మినెంట్ ఎంఈఓ లేకపోవడం వల్ల ప్రాథమిక విద్యారంగం సంపూర్ణంగా రోజురోజుకీ నాశనం అవుతుందని వాపోయారు గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాథమిక విద్యారంగం సర్వనాశనం అయిందని విమర్శించారు.చర్ల మండలానికి పర్మినెంట్ ఎంఈఓ లేకపోవడం వల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజుకి తగ్గుముఖం పడుతుందని పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత గణనీయంగా పడిపోతుందని ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా నడుచుకోవడం లేదని పాఠశాలలో సబ్జెక్టులకు సరిపడా ఉపాధ్యాయు లు లేరని ఏజెన్సీ ప్రాంతంలో ప్రాథమిక విద్యారంగాన్ని అభివృద్ధి చేసి ఎస్టి ఎస్సి బిసి మైనారిటీ ఎంబీసీ ఓసీ లోని నిరుపేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.లేనియెడల భవిష్యత్తులో మండల విద్యారంగాన్ని కాపాడుకునే దానికోసం ప్రజాపంద ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు సంఘం మండల నాయకులు ఏం ఎల్ ఎన్ రెడ్డి రెడ్డి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్. పాలన్ చుక్కయ్య. చెన్నై మోహన్. మెహమదా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె.షాజహాన్ ముంతాజ్ దంపతుల చేతుల మీదుగా మీసాల సన్విత్ కు సత్కారం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కొత్తగూడెంజిల్లాచర్లమండలంగురుదేవ్విద్యాలయం నందు మీసాల.సన్విత్ కుమార్ తండ్రి మీసాల.సతీష్ వినీల ను.ఎస్ కే ఎస్ చారిటీ చైర్మన్ ఎస్.కె.షాజహాన్ వారి ముంతాజ్ విద్యార్థిని అభినందిస్తూ సన్మానించి జ్ఞాపికను అందజేసారు.ఈ విద్యార్థి గురుదేవ్ విద్యాలయం నందు 5వ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి భగవద్గీతలోని 18 అధ్యాయాలకు గాను 12 అధ్యాయాలను అనర్గళంగా వివరిస్తూ పలువురి ప్రశంశలు అందుకున్నాడు.ఈ విద్యార్థి పియానో.డాన్సులలో కూడా అద్భుత ప్రతిభకనబరుస్తున్నాడు. ఈ విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ షాజహాన్ విద్యార్థి వారి తల్లిదండ్రులను అభినందించి శాలువాలతో సత్కరించారు. పాఠశాల ప్రధానాచార్యులు హెచ్.జి.వి ప్రసాద్ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా అభివర్ణిస్తూ భవిష్యత్తులో మరింత ఆకాంక్షలకు అనుగుణంగా విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రహమణ్య.జి.శ్రీనివాస్ తో పాటుగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి రంగంలో రానించాలి



రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు నూతన బట్టల షాపు ఓపెనింగ్ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఆధారపడకుండా స్వయం కృషితో ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ కుల్కచర్ల మండలం మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాటన్ పల్లి అంజిలయ్య మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్ రరాంరెడ్డి మహిళా మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ మరియు డాక్టర్ జానకిరామ్ చౌహన్,విష్ణువర్ధన్ రెడ్డి, షాప్ యాజమాన్యం,యువకులు పాల్గొనడం జరిగింది.

## ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 130 - సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ లో కొనసాగుతున్న ఇండోర్ స్టేడియం పనులను శుక్రవారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ కాలనీలా అభివృద్ధి కోసం గతంలో కేటాయించిన ఖాళీ స్థలాలలో ఇండోర్ స్టేడియం, పార్కుల అభివృద్ధి వంటి పనులను చేపట్టడం ద్వారా కాలనీవాసులతోపాటు క్రీడాకారులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో చేపట్టవలసిన పనులపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, యూసుఫ్, ప్రభాకర్, ఎస్ ఆర్ నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టిటికే శ్రీనివాస్ రావు, మల్లికార్జునరావు, బాబి, పూర్ణచందర్ గుప్త, శేష చారి, భాస్కర్ రెడ్డి, టీ.అనిల్, రమణ గణేశన్, రామకృష్ణ, దుర్గా రావు, కిరణ్, రాజు, హరిబాబు, వర్మ, రామస్వామి, వేణు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- డిండి మండల పరిధిలో ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుంచి ఆయకట్ట రైతాంగానికి శుక్రవారం దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, చిక్కుడు వంశీకృష్ణ, ప్రాజెక్టు అధికారి ఈ.ఈ శ్రీధర్ రావు కలిసి గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేయడం జరిగింది.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది శాసనమని ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోపు చేయబోతున్నామని, వ్యవసాయాన్ని పండుగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు సంవత్సరానికి రెండు దఫాలుగా ఎకరాకు 7500 అందిస్తామని, రైతులను రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం 26 వేల కోట్ల రూపాయలను రైతుబంధు ద్వారా దుర్వినియోగం చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, నీటి పారుదల శాఖ అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి దందాలకు మంథని పుట్టినిల్లు



పర్మిషన్లకు విరుద్ధంగా చెరువు మట్టి తవ్వకాలు
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 28

మంథని నియోజకవర్గంలో ఇటుక బట్టీల పరిశ్రమలకు మట్టి వినియోగించుకునేందుకు కొన్ని చెరువుల్లో మట్టిని తరలించుకు పోయేందుకు అనుమతులు ఇచ్చారు అయితే ఒక్కోచోట ఒక్కో రీతిలో పర్మిషన్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ విధానాలకు దారితీస్తున్నాయి మొక్కుబడి తంతుగా సగిస్తున్న అధికార యంత్రాంగం పూడికతీత పనులు పేరిట నిబంధనలకు పాతరా వేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి బహిరంగంగా ప్రభుత్వ ఆధీనంలో ఉండే చెరువులు కుంటల్లో పూడికతీతకు అనుమతిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ కాపీలు మాత్రం బయటకు ఇవ్వడానికి ఇరిగేషన్ అధికారులు నిరాకరిస్తున్నారు పబ్లిక్ ప్రాపర్టీ విషయంలో వారు ప్రైవేటు వ్యవహారాలు చక్కబెడుతున్నారు విమర్శలు వస్తున్నా అధికారులు ప్రొసీడింగ్స్ కాపీలు మంత్రి అడిగిన ఇవ్వమని అవసరమైతే చూపిస్తామని ఇరిగేషన్ అధికారి చెప్తున్న సమాధానం విడ్డూరంగా ఉంది మంత్రికి కూడా ప్రొసీడింగ్స్ ఇవ్వమని సదరు అధికారి చెప్తున్న సమాధానం ఎలాంటి ప్రొసిడింగ్స్ లేకుండా బిల్లులు లేకుండానే కోట్లు విలువ చేసే మట్టిని అక్రమంగా దోచుకుంటున్నారు

## ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించండి



ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీం మాదిగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని బాబుజాగ్జీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ తాలూక నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సౌట కాశీం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలు ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఎమ్మార్పీఎస్ పోరాటం వల్లనే మాదిగలలో ఆత్మగౌరవం, ఐక్యత, హక్కులు వచ్చాయని అన్నారు. వర్గీకరణ ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీం మాదిగ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జి కొయ్యల భరత్, ఎమ్మార్పీఎస్ అచ్చంపేట మండల అధ్యక్షులు ప్రవీణ్,ఎంఎస్ఎఫ్ అమ్రాబాద్ మండల అధ్యక్షులు బర్పాటి రాజు, ఎంఎస్ఎఫ్ తాలూక నాయకులు శ్రీకాంత్, సీనియర్ నాయకులు మల్లికార్జున్, అమర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలం పాటను ఆపాలి బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి అప్పగించాలి



సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలం పాటను ఆపాలని అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు గనులను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాలని పూనుకోవడం జరిగింది. ఇప్పటికే గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా 500 బొగ్గు బ్లాక్ లు ఉంటే ఇప్పటికే 300 బొగ్గు గనుల బ్లాకులను ప్రైవేటీకరణ చేయడం జరిగిందని అన్నారు.శ్రావణపల్లి బ్లాకును వేలం పాట వేయడం జరిగిందన్నారు.ఈ వేలం పాటలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనడం జరిగింది.వీరిని సిపిఎం పార్టీ గనులను వేలం పాట వేయడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దీని వలన తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కిషన్ రెడ్డి గనుల శాఖ మంత్రి పదవి చేపట్టగానే తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్ర బిజెపి కూటమి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ సుల్తాన్, సిపిఎం పార్టీ నాయకులు ఏ.నిర్మల,సైదులు, హనుమంతు,జంగమ్మ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు మైండ్ దొబ్బింది



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వి.చత్రు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని, పవర్ పోగానే పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నాడని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వి.చత్రు నాయక్ మండిపడ్డారు.శుక్రవారం ఆయన ఢిల్లీ నుంచి చరవాణి ద్వారా మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులతో రాజకీయం చేయడం తగదని ఆయన హెచ్చరించారు. పదేళ్లు పవర్‌లో ఉండి, ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను సతాయించారన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వక, ఇచ్చిన వాటిలో లీకులు, వంటివి చేస్తూ నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసిందన్నారు.గతంలో టీఎస్ పీఎస్సీ తప్పిదాలతో ఆత్మహత్య చేసుకున్న ప్రవల్లికను కూడా కేటీఆర్ అవమానపరిచాడన్నారు. గ్రూప్ 1 లీకేజీ సమయంలో కేటీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగాల భర్తీ తప్పకుండా ఉంటాయన్నారు. నోటిఫికేషన్లు, ఉద్యోగాల భర్తీ సమయంలో ఎలాంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా నియామకాలు చేపట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ రెడీగా ఉన్నదన్నారు. నిరుద్యోగులను రెచ్చకొడితే ఊరుకోబోమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వి.చత్రు నాయక్ హెచ్చరించారు.

## కాలనీ స్ట్రీట్ బోర్డులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తరుణంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది.పట్టణ ప్రజలకు సౌలభ్యంగా ఉండే విధంగా కాలనీ స్ట్రీట్ బోర్డు ఏర్పాటు చేసి గూగుల్ ద్వారా కాలనీలోని గమ్యాన్ని చేరుకునేందుకు చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అన్ని వార్డులలో స్ట్రీట్ బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతున్నది.ఈ రోజు చెరుకు బావి కింగ్స్ హాస్పిటల్ ఆవరణలో స్ట్రీట్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగినది. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.మున్సిపల్ కేంద్రంలోని అన్ని వార్డులలో స్ట్రీట్ బోర్డులు అమర్చడం జరుగుతుంది.పట్టణంలో ప్రజాదరణ మెరుగుపడటంతోటి కాలనీలో ఎక్కడికి వెళ్లాలన్నా సులభతరం అవుతున్నది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్,ఎఇ వెనిల్ కుమార్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఆలే నాగరాజు, బొడిగె బాలకృష్ణ, మేనేజర్ లింగయ్య, బిల్ కలెక్టర్ రాజు, బుచ్చి రాములు, డాక్టర్ కాటంరాజు,నాయకులు ఎండి ఎజాస్, చిలువేరు శ్రీశైలం, ఎండి ఖలీల్, చెరుకు లింగస్వామి, వర్కాల రాము, రాకేష్ రెడ్డి, వీరమల యాదయ్య, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



ప్రయివేటు పాఠశాలల ఫీజులను నియంత్రణ చేయాలి
ఎర్ర నరేష్
భువనగిరి జూన్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలం సోమనాద్రిపురం గ్రామంలో శుక్రవారం.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎస్ ఎస్ యూ మండల నాయకులు స్వేరో సర్కిల్ వాలంటరీ ఎర్ర నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రయివేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ చేయాలని, దాని కోసం చట్టం తేవాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయిననందున విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు ఉండాలని, మధ్యాహ్నం బోజన పథకం సరిగ్గా అమలు చేయాలని, విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, తాగు నీరు, మూత్ర శాలలు, ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి, ఎర్ర శివ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాన్యం చెల్కప్రాథమిక ఆరోగ్య కేంద్రం సొంత భవనం త్వరగా పూర్తి చేయాలి. ఐద్వా డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా





అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈ రోజు మాన్యం చెల్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సర్వే నిర్వహించడం జరిగింది. ఐద్వా అధ్యక్ష మరియు కార్యదర్శి తుమ్మల పద్మ మరియు భూతం అరుణకుమారి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలోని మాన్యం చెల్కా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సొంత భవనం లేక ఇక్కడ సిబ్బంది ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. వచ్చిన పేషెంట్లకు గాలి వెళుతురు లేక ఇబ్బంది పడుతున్నారు.వెంటనే సొంత భవనం నిర్మించాలని కోరుతూ ఇక్కడ స్టాఫ్ 15 మంది ఉన్నారు. ఒకే డాక్టరు రోజు కి 100 మంది పేషెంట్లను చూడడం జరుగుతుంది. కావున ఇంకొక డాక్టర్ ని రిఫర్ చేయాలని కోరుతూ ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం ఉంటుంది. కాబట్టి ఒకే డాక్టర్ రోజు చూసే 100 మందికి కాక అదనంగా పేషెంట్లు వస్తారు. వాళ్లకు ఫార్మసిస్ వాళ్లే మెడిసిన్ ఇవ్వడం జరుగుతుంది. అలా కాకుండా డాక్టరు పరీక్షలు చేసి చూస్తే బాగుంటుందన్నారు. గవర్నమెంట్ నిధులు కేటాయించి సొంత హాస్పిటల్ త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ఇక్కడ స్టాఫ్ కి శాలరీస్ కూడా మంత్లీ మంత్లీ రావటం లేదు వైఫై కనెక్షన్ వాళ్ళ సొంత ఖర్చులతోనే ఉపయోగిస్తున్నారు. అలాగే కరెంట్ బిల్లు కూడా (20000) ఇరవై వెయ్యి పెండింగ్ లో ఉంది. ఈ సమస్యలపై త్వరగా ప్రభుత్వం స్పందించి ఇక్కడ కావలసిన నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేసినారు.

## జూన్ 30న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



ముఖ్య అతిథులుగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆహ్వానం
రాష్ట్ర దళిత సంఘాల నాయకులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత సంఘ సంస్కర్త,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జూన్ 30న వికారాబాద్ జిల్లా దోమ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావాలని హైదరాబాదులో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి విగ్రహ ఆవిష్కరణకు తప్పకుండ రావాలని రాష్ట్ర దళిత సంఘాల నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు కనకం మొగులయ్య సొసైటీ చైర్మన్, కులకచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ బ్లాక్ బి.అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, బ్రాహ్మణపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులురఘురాం,వెంకటయ్య,సాయిబాబు,నర్సింలు,లక్ష్మన్,ఎల్లయ్య,వెంకటయ్య,ప్రభు,ఆ నందం,నరహరి,తదితరులు ఉన్నారు.

## వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక కాల్వ శ్రీరాంపూర్ :





పాఠశాల అభివృద్ధి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ వెన్నంపల్లి, మంగపేట, పెగడపల్లి, కూనారం, గంగారం గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కాల్వ శ్రీరాంపూర్ లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ సంభాషిస్తూ వారి విద్యాప్రమాణాలు, చదివే, రాసే సామర్థ్యాన్ని పరిశీలించారు. పిల్లలకు ఏకరూప దుస్తులు అందాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, పాఠ్యపుస్తకాలు వచ్చాయా వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల అకాడమీ అధికారి డాక్టర్ పీఎం షేక్, జిసిడివో కవిత, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, సంబంధిత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్స్, ఎఎపి పిఆర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఉమ్మడి నల్లగొండజిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మాహేందర్ రెడ్డి పై అవిశ్వాసం నెగ్గిన తరువాత త్వరలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో డీసీసీబీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న మునుగోడు డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి అభినందనలు తెలిపిన చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ చెన్నగొని అంజయ్య, సిద్దిపేట శేఖర్ రెడ్డి,కంది భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రాములు సేవలు చిరస్మనీయం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి


ప్రజా గొంతుక ప్రతినిధి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం





నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి సాగర్ మండలం, రాజవరం గ్రామంలోప్రాథమిక పాఠశాల ఆవరణ నందుప్రధానోపాధ్యాయులు జంగాల వెంకట్రాములు(ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం) ఉద్యోగ విరమణ సన్మాన మహొత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్సీ మొదటగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు.తదనంతరం ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు,సన్మాన గ్రహీత దంపతులు జంగాల వెంకట్రాములు,లక్ష్మమ్మ ను పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగాఎమ్మెల్సీ మాట్లాడుతూ.వెంకట్రాములు ఈ ప్రాంతంలో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా సేవలు చిరస్మణీయం అని,గత 35 సంవత్సరాలలో ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు సేవలు అందించి, ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన వెంకట్రములును అభినందించారు. ఈసమాజంలో ఉపయోగపడే సేవలను అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోమండల విద్యాధికారి రాము, రాజవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది ప్రసాద్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సదరంక్యాంపులను,సద్వినియోగంచేసుకోవాలి




డిఆర్డిఏ,అధికారి,నర్సింగరావు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

వికలాంగులుఅర్హతసర్టిఫికేట్స్ కొత్తవి,రెన్యువల్ పొందేందుకు(జులై)నెలలోనిర్దేశితతేదీలలో గద్వాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో (సదరం క్యాంపులను)నిర్వహిస్తున్నట్లుజిల్లాగ్రామీణఅభివృద్ధిఅధికారినర్సింగరావుపత్రికప్రకటనలోతెలిపారు. జులై నెలకు సంబంధించి 02, 09, 16, 23, 30 వ తేదీలలో(కంటి,మానసిక వికలత్వం)ఉన్నవారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనీనర్సింగరావు తెలిపారు. జులై 03,10,24,31వతేదీలలో (శారీరక వికలత్వం) ఉన్నవారికి, జూలై 05, 12, 19, 26 వ తేదీలలో (చెవిటి,మూగ) వికలత్వం ఉన్నవారికి సదరంక్యాంపులునిర్వహిస్తామని నర్సింగరావు తెలియజేశారు.ఆయా తేదీలలోమీకుదగ్గరలోని(మీసేవకేంద్రాల్లో)సదరం స్లాట్,బుకింగ్,చేసుకున్నవారు వికలత్వ నిర్ధారణ పరీక్షలకు రావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు పేర్కొన్నారు. సదరం క్యాంపుకు హాజరైన వారికి పరీక్షలు చేసిన అనంతరం అదేరోజు సదరంధ్రువపత్రం(సర్టిఫికెట్లను) ఇవ్వనున్నట్లు డి ఆర్,డిఎఅధికారినర్సింగరావువికలాంగులకుతెలియజేశారు.




## జులై 15న నేతన్న గర్జన జయప్రదం చేయండి



7 నుండి 15 వరకు నేతన్న పోరు యాత్ర
మగ్గం నడవాలి
ప్రజా గొంతుక ప్రతినిధి నల్గొండండ జిల్లా

నేతన్న బతకాలి అనే నినాదంతో చేనేత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం చేపట్టాలని డిమాండ్ చేస్తూ జూలై 7 నుండి 15 వరకు నేతన్న పోరుయాత్ర జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కోశాధికారి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారుశుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ చేనేత కార్మిక సంఘం,తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) సంఘాల సయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేనేత, పవర్ లూమ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత మరియు పవర్లూమ్ పరిశ్రమకు గాని, కార్మికులకు గాని ఉపాధి ,అభివృద్ధి, సంక్షేమం కోసం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గతంలో ఉన్న సబ్సిడీ ఐడీసీ నేతన్న బీమా, బతుకమ్మ చీరల పథకాల అమలు నిలిపివేసింది. మరియు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పరిశ్రమలు తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటూ మూతబడుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు 8 మంది నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీనిని బట్టి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు. సహకార సంఘాల లో కొనుగోలు చేసిన వస్త్రాలకు బకాయిలు చెల్లించలేదు. దీనితో వడ్డీల భారంతో అప్పుల్లో కూరుకు పోతున్నాయని అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగాల్సి ఉన్న 11 సంవత్సరాలు అయినా నేటికీ సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం వెంటనే చేనేత ,పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమానికి 2వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని,ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి అమలు చేయాలని, ప్రతి నేతన్న కుటుంబానికి 5 లక్షల పెట్టుబడి సహాయం ఇవ్వాలని, వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. పేరుకుపోయిన వస్త్రాల నిలువలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో వస్త్రాలను కొనుగోలు చేసి కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని 90 శాతం సబ్సిడీపై పట్టు నూలు పరికరాలు ఇవ్వాలని, వస్త్ర ఉత్పత్తి కేంద్రాలలో నూలు డిపోలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమైన వస్త్రాలను రాష్ట్రంలో ఉత్పత్తి చేయించాలని కోరారు. ఇటువంటి పరిస్థితుల్లో చేనేత మరియు పవర్లూమ్ పరిశ్రమలను మరియు కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ "మగ్గం నడవాలి నేతన్న బ్రతకాలి" నేతన్న పోరుయాత్ర జులై 7 న సిరిసిల్లలో ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 ముఖ్యమైన కేంద్రాలు చేనేత మరియు పవర్లూమ్ కేంద్రాల్లో బస్సు యాత్ర జరుగుతుందని జూలై 15న ఇందిరాపార్క్ దగ్గర నేతన్న గర్జన చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ తెలంగాణ పవర్లు వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత పవర్లు కార్మిక సంఘాల నాయకులు కర్నాటి శ్రీరంగం ,గడ్డం దశరథ సురపల్లి భద్రయ్య వాలుగొండ మధు, ఎక్కలదేవ్ శంకరయ్య, ఏలే శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహా, సలివొజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎస్పి భూముల సమస్యల గురించి మాజీ మంత్రివర్యులు జానారెడ్డిని కలిసిన ఇబ్రహీంపేట గ్రామ వాసులు



ప్రజాగొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//ఇబ్రహీంపేట//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం

హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట వార్డుకు చెందిన ఎన్ ఎస్ పి భూముల సమస్యల గురించి మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డిని మర్యాదపూర్వకంగా వారి నాగార్జునసాగర్ నివాసము నందు ఇబ్రహీంపేట కు చెందిన కొంతమంది రైతులు కలిసి విజ్ఞప్తి చేయుట జరిగినదివీరిని కలిసిన వారు రిటైర్డ్ పి ఈ ఓ కిసరి యుగంధర్ రెడ్డి మొదటి వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య యాదవ్ రైతు సంఘం నాయకులు కీసరి రాంరెడ్డి మాజీ సర్పంచ్ రుద్రాక్షి స్వప్న మహేష్ ,మాజీ వార్డ్ నెంబర్ షేక్ ఇక్బాల్, మాజీ వార్డ్ నెంబర్ నాదెండ్ల కొండలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల తిరుమలేష్, మైనారిటీ నాయకులు అయుబ్ ఖాన్, షేక్ యాకుబ్, నల్లబోతు పెద్దులు యాదవ్,చిత్రం రవి తదితరులు పాల్గొన్నారు.

# నానోయూరియా(ఎరువుల)వలనకలిగే,ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన సదస్సు...



ఏఈఓ భరత సింహ.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా ఇటిక్యాలమండలం,చాగాపురం,రైతువేదికనందు ఏ ఈ ఓ భరతసింహ్ ఆధ్వర్యంలో రైతులకు నానోయూరియా(ఎరువుల) గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ భరతసింహ్మీడియాతో మాట్లాడుతూ,నానో యూరియా వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ఆయన వివరిస్తూ,ఇది అన్నిపంటలకుఉపయోగపడుతుందనీ ఏఈఓ తెలియజేశారు.సురక్షితమైన మరియు పర్యావరణఅనుకూలమైనస్థిరమైనవ్యవసాయానికిఉపయోగపడుతుంద ఆయన రైతులకు తెలిపారు.దిగుబడిని ప్రభావితం చేయకుండా యూరియా మరియు ఇతర నత్రజని కలిగిన యూరియాను ఆదా చేస్తుంద అని ఆయన తెలియజేశారు.పర్యావరణ కాలుష్యం సమస్య నుండి విముక్తి, అంటే నేల,గాలిమరియు నీటినాణ్యతనుమెరుగుపరచడంతోపాటు
దానిఎరువులవినియోగసామర్థ్యంఎక్కువగాఉంటుందమీఏఈఓభరతసింహ్రైతులకుతెలిపారు.పంటఉత్పత్తిపెరుగుదలనాణ్యతకూడాపెరుగుతుందనీఆయనతెలిపారు.లిక్విడ్,నానోయూరియా దరఖాస్తు పిచికారీ విధానం, వివరాలను ఆయనరైతులకుతెలియజేశారు.పెరిగిన పంటకు లీటరు నీటికి 2 నుంచి 4 మి.లీ నానోయూరియాద్రావణం కలిపి పిచికారీ చేయాలనీ,నానోయూరియాను తక్కువ నత్రజని అవసరమయ్యేపంటలలో లీటరు నీటికి 2మి.లీ మరియుఎక్కువనత్రజనిఅవసరమయ్యేపంటలలో4మి.లీవరకువాడవచ్చునని,నానోయూరియాను తృణధాన్యాలు, నూనెగింజలు,కూరగాయలు, పత్తి మొదలైన వాటిలోరెండుసార్లు వేయాలని మరియు పప్పుధాన్యాలలో ఒకసారి మొలకెత్తిన (30)నుండి(35)రోజులతర్వాతమొదటిపిచికారీ లేదా (1) వారానికి ముందు రెండవ పిచికారీ చేయాలనీ భరత సింహ రైతులకుతెలియజేశారు. పుష్పించే ఒక ఎకరం పొలానికి స్ప్రింక్లర్‌కు దాదాపు (150) లీటర్ల నీరు సరిపోతుందనీ ఆయన వివరించారుఎరువుల యొక్కరవాణా మరియు నిల్వ ఖర్చులు తగ్గుతాయనీ మరియు రవాణా,సులభ తరం అవుతుంద నీ భరత సింహ్ తెలియజేశారు.పిచికారీసూచనలుమరియు జాగ్రత్తలు గురించి కూడా రైతులకు ఆయన వివరించారు.మందులను,ఉపయోగించేముందుమందుబాటిల్ ను బాగా షేక్ చేయాల నీ ఆయన రైతులకు తెలియజేశారు.ఉదయంలేదాసాయంత్రం పిచికారీ చేయాలనీ బలమైన సూర్యకాంతి, బలమైన గాలి మరియు భారీమంచులోఉపయోగించవద్దనీ భరత సింహ్ రైతులకు వివరించారు.నానో యూరియాను పిచికారీ చేసిన (12) గంటల్లోపు వర్షం పడితే మళ్లీ పిచికారీ చేయాల నీ,ఆయన,తెలియజేశారు.జీవ ఉత్ప్రేరకాలు100% కరిగే ఎరువులు మరియు వ్యవసాయరసాయనాలతోకలిపి,ఉపయోగించవచ్చునిఉత్తమఫలితాల కోసం,నానోయూరియాను దాని తయారీ తేదీ నుండి(2)సంవత్సరాలలోపు ఉపయోగించాల నీ భరత సింహ రైతులకు సూచించారు.నానోయూరియావిషపూరితం కాదనీ, అయితే, భద్రత కోసం పంటపై పిచికారీ చేసేటప్పుడు ఫేస్ మాస్క్ మరియు గ్లౌజులు వాడాలని భరత సింహ్రైతులకుసూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,తదితరులుపాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేశాం...





జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్
ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేశామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి మిలీనియం హాల్ లో నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు. సంబంధిత జిల్లా అధికారులు ఆయా శాఖలలో నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. వ్యవసాయ శాఖపై చర్చ జరుగుతుండగా, వానాకాలం పంట సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జూలై 30 లోగా ప్రభుత్వ హామీ మేరకు రైతు భరోసా నిధులు, రైతు కూలీలకు 12 వేల రూపాయలు పంపిణీ చేయాలని, అదేవిధంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులు పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టాలని ఓదెల జెడ్పిటిసి గంటా రాములు ప్రతిపాదించగా, పాలకుర్తి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి దానిని బలపర్చగా, సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యుల అంగీకారంతో ఆ తీర్మానాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఆమోదించారు. విద్యా శాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను, మన దగ్గర అందుబాటులో ఉన్న అనుభవం, నైపుణ్యం గల ఉపాధ్యాయుల వివరాలను తెలియ జేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. గతంలో ప్రారంభించిన సీఎం అల్పాహార పథకం అమలు వివరాలను సభ్యులు ఆరా తీశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. వైద్యారోగ్య శాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ, పోషకాహార లోపం ఉన్న పిల్లలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు.డయాగ్నస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా జరిగే వైద్య పరీక్షలపై సామాజిక మాధ్యమాలు, సిటీ కేబుల్ లలో విస్తృతంగా ప్రచారంచేయాలని, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టుకుని ప్రైవేటు పరీక్షా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదనే సందేశం పంపాలని సభ్యులు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ, జూలై 4, 2024 తో స్థానిక సంస్థల గడువు ముగుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గత 5 సంవత్సరాలుగా 20 జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. అమ్మ తనకు జన్మ నిస్తే, ఈ స్థాయికి ఎదిగేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణమని, ఈ ఇద్దరికీ తాను జీవితాంతం కృతజ్ఞతతో ఉంటానని అన్నారు. దేశంలోనే అత్యున్నత సభగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని తాను భావిస్తానని, అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, పార్లమెంట్ లోక్సభలో ఎంపీలు మాత్రమే ఉంటారని, జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే అధికారులు ఉంటారని, ప్రజా సమస్యలపై విస్తృతంగా ఇక్కడ చర్చ జరుగుతుందని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి దశ, దిశ చూపించే ఎంపీలు, ఎమ్మెల్యేలు సర్వసభ్య సమావేశంలో పాల్గొంటూ క్షేత్ర స్థాయి సమస్యల పట్ల అవగాహన కల్పించుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా కృషి చేశామని, దీనికి అధికారులు సంపూర్ణంగా సహకారం అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలను అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీల దృష్టికి తీసుకుని వచ్చిన జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు, ఎంపీపీ అధ్యక్షులకు జెడ్పీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో స్థానిక సంస్థలు మరింత బలోపేతం కావాలని జెడ్పీ చైర్మన్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఓదేల జెడ్పిటిసి గంటా రాములు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా గత 20 సర్వసభ్య సమావేశాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాత్రమే మనమంతా కృషి చేస్తున్నామని,నిబంధనల ప్రకారం మనమంతా పారదర్శకంగా భవిష్యత్తులోనూ మన విధులను నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేస్తూ అధికారాలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, స్థానిక సంస్థలలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉండటం వల్ల తనకు జెడ్పిటిసిగా అవకాశం లభించిందని, గత 5 సంవత్సరాలుగా ఎక్కడ స్వార్థం, బంధుప్రీతి లేకుండా ప్రజలకు సేవలు అందించామని, దీనికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ను సన్మానించారు. జెడ్పీటీసీలు, ఎంపీపీ, కో ఆప్షన్ మెంబర్ లను, జెడ్పీ సి.ఈ.ఓ., అధికారులను జెడ్పీ చైర్మన్ సన్మానించారు. ఈ జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ సీఈవో కె.నరేందర్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి జన్మదిన వేడుకలు.



ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి

హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రవీణ్ రెడ్డి అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రవీణ్ రెడ్డి హుస్నాబాద్ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారు అని సహకార సంఘం ద్వారా రైతులకు ఆయన ఎన్నో సేవలను అందిస్తున్నారు అని మాజీ ఎమ్మెల్యే సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారూూ

# జూలై 1న సదరం స్లాట్ బుకింగ్.....

డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్
ప్రజా గొంతుక పెద్దపెల్లి :

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జూలై 1న సోమవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జూలై 11న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు జూలై 18న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, శారీరక అంగ వైకల్యం గలవారు జూలై 4, జూలై 25 నాటి క్యాంప్ స్లాట్ కొరకు జూలై 1న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని అన్నారు . కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు డిపార్ట్మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ (ఎస్.ఎం.ఎస్.) ద్వారా వస్తాయని, అట్టి మొబైల్ ఫోను తప్పనిసరిగా క్యాంపుకు తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్. రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి...



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :

పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా 10 రోజుల్లో పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపీడీవోలు పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని, అవసరమైన చోట అదనపు నిధులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ప్రస్తుతం మనం చేసిన పనులు మరో 10సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాంగీర్ బాబా అధ్వరంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



చిన్నారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వనపర్తి జిల్లా లోని జిల్లా యువజన కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఇర్ఫాన్ , షేక్ అఫ్రోజ్ యువ నాయకుడు, వార్డు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాంగీర్ బాబా అధ్వరంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్ను లు పంపిని చేసారు ఈ కార్యక్రమంలో హస్సేన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు యూత్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు హస్సేన్, మన్సూర్, ముజ్జు పల్గున్నారు

# ప్రజా ప్రతినిధులు ఎప్పటికీ ప్రజా సేవకులు

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



119 నియోజకవర్గాల్లో వనపర్తిని ముందంజలో నిలిపేందుకే ప్రత్యేక దృష్టిసర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యేపదవీకాలం తాత్కాలికమని ప్రజా ప్రతినిధిగా ఒక్కసారి ఎన్నికైతే సమాజంలో ఎప్పటికీ ప్రజా సేవకుల గానే మిగిలిపోతామని ఎక్కడ ఎవరు అసంతృప్తి చెందకుండా ప్రజాక్షేత్రంలో ప్రజాసేవను చేస్తూనే ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు శుక్రవారం పెద్దమందడి మండలం సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే శాఖలపై అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సాగు చేసిన పంటలను పక్కాగా నమోదు చేయించాలని సాగుచేసిన ప్రతి రైతు ప్రభుత్వం తరఫున లబ్ధి పొందేలా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరున ప్రజాధనం వృధా చేసింది తప్ప ప్రజలకు తాగునీటి సమస్యలు తీర్చలేదని నేడు నియోజకవర్గంలో కేవలం తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకే 3కోట్ల 60 లక్షలు ప్రత్యేకంగా కేటాయించామని అధికారులు తాగునీటిపరంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు ఇట్లు సమస్యలను పరిష్కరించి రైతులకు అత్యవసరమైన సేవలపట్ల విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సీజనల్ వ్యాధులను సంక్రమించకుండా తగు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు ఎమ్మెల్యే సూచించారు.పంచాయతీరాజ్ శాఖ పరంగా నియోజకవర్గం లోని అన్ని గ్రామాలపై దృష్టి సారించి గుర్తించి బాగు చేయించాలని ఎమ్మెల్యే సూచించారు గ్రామాల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లకు వేతనాలు క్రమం తప్పకుండా అందించాలని ఎక్కడ జాప్యం రాకుండా చూసుకోవాలని ఆయన ఆదేశించారు పార్టీలకతీతంగా పనిచేసే నియోజకవర్గం ను అన్ని రంగాలలో ముందు ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీటీసీలకు చేపట్టిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శాలువాలు పూలమాలలతో వారిని సన్మానించారు ఈకార్యక్రమంలో పెద్దమందడి ఎంపిపి రఘు ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ భారతి ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ప్రజాప్రతిని అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా గోశాలకు గ్రాసం అందజేత.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ శ్రీ పెరిగిద్ద ఆంజనేయ దేవాలయం వద్ద గల శ్రీధర్మశాస్త్ర గోశాలలోని ఆవుల గ్రాసం నిమిత్తం సుల్తానాబాద్ వాస్తవ్యులు కాయితోజు స్వాతి-నాగరాజు ల కుమారుడు అభినవ్ పుట్టినరోజు సందర్భంగా1016/- రూపాయలు, తవుడు, అరటిపండ్లు, శనగలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత తల్లి లక్ష్మీ, కూతురు హిమాన్షి, గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య గోసాల సభ్యుడు పృద్వీప పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ, తమ కుమారుని పుట్టినరోజు వేడుకలను గోవుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ,గోవులను కాపాడుకునే బాధ్యత మనందరిదని, ప్రతి ఒక్కరు తమ వంతు సహాయంగా ఆర్థిక ,వస్తు , గ్రాసం రూపేనా తమ వద్ద ఉన్న గోవులకు కాని గోశాలకు గాని అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్,



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారము మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్ఐ బి.శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి మండలం నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన బొర్డోజు శ్రీనివాస చారికి గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన నారోజు విజయతో 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.4 సంవత్సరాల క్రితం గుర్రంపోడ్ మండల కేంద్రానికి వచ్చి స్థిరపడ్డారు. ఈ నెల 24న బొడ్తోజు శ్రీనివాసచారి(40) తన పెద్ద కుమారుడు బొడ్డేజు మహేష్ ను మోడల్ స్కూల్ నుంచి సాయంత్రం ఇంటికి తీసుకొని వస్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ (టిఎస్ 05 ఈజెడ్ 1556) బలంగా ఢీకొనడంతో అయినాయి. వెంటనే నల్లగొండకు తీసుకెళ్లగా అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తీసుకేళ్లగా చికిత్స పొందుతూ శుక్రవారము సాయంత్రం మృతి చెంచాడు మృతినికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతిని మామ నారోజు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐతెలిపారు.

## జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలి

గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి
రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్
హైదరాబాద్ జూన్ 28 ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ రాష్ట్రం త్యాగాల పునాదుల మీద ఏర్పడి పది సంవత్సరాలు దాటినప్పటికీ నేటి వరకు త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించకపోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తున్నదని పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నదని మిగతా రాయితీలతో ఉద్యమకారులను గౌరవిస్తున్నదని మరి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు నమ్మకం ఉన్నదని అందుకోసమే గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో నిన్న మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఉద్యమకారుల ఫోరం భాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నామని మరి ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం 25వేల రూపాయల పెన్షన్ తో పాటు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఉద్యమకారులను గౌరవించాలని ఆయన అన్నారు గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించనందుని ఉద్యమకారుల ఉసురు తగిలి పోయిందని ఆయన గుర్తు చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పటోళ్ల.సురేందర్ రెడ్డి. జ్యోతి రెడ్డి.గుండేటి ఐలయ్య బల్దేవ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## పీ వీ నరసింహారావు స్వగ్రామంలో ఘన జయంతి

ప్రజా గొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి





మాజీ ప్రధాని, భారతరత్న పివి నరసింహారావు 103వ జయంతి సంధర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పివి స్వగ్రామం వంగరలోని ఆయన నివాసంలో పివి విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పీవీ నర్సింహారావు చేసిన సంస్కరణలు,ఆయన పాలన దక్షతను కొనియాడారు. తాను వంగర గ్రామానికి రావడానికి అవకాశం కల్పించిన మాజీ సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. తనను బంధించి చెంచల్ గూడ జైల్లో ఉంచినప్పుడు పివి నరసింహారావు గురించి తెలుసుకున్నానని, ఎప్పుడైనా ఆయన స్వగ్రామం వెళ్ళాలని అప్పుడే అనుకున్ననన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పీవీ అంటే ప్రపంచం మొత్తంలో అపరమేధవి అని కొనియాడారు. పీవీ ఇంట్లో జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు. ఆయన స్వగ్రామంలో వేడుకలతో పాటుగా గ్రామ సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా పని చేయవచ్చునన్నారు. పీవీ కి 14 భాషలు కాదు 15వ భాష మౌనంగా ఉండడం కూడా తెలుసునని సభలో హాస్యం పండించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి చొక్కా రావు, వెంకటస్వామితో తాను శిష్యరికం చేశానని వారితో పీవీ కి అత్యంత సన్నిహితం ఉందని గుర్తు చేశారు. కేసిఆర్ పులి నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రం సాదించినం అని అంటున్నాడనీ కానీ పార్లమెంట్ లో తమ పోరాటం లేనిది రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాలేదని గుర్తు పెట్టుకోవాలన్నారు. పివి కూతురు సెక్రటేరియట్ లో ఎదురు పడితే తాను స్వయంగా తీసుకువెళ్ళి, పివి కూతురుకు రాజకీయాలతో సంబంధం లేదని సన్మానం చేశానని గుర్తు చేశారు.

## అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన వైస్ ఎంపీపీ

ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నారాయణపురం గ్రామం లో వైస్ ఎం పి పి కల్లూరి అనిల్ రెడ్డి, ఉప్పల గాలయ్య, ఇంటినుండి గోళన గౌరయ్య, ఇంటివరకు అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు, శంకుస్థాపన కార్యక్రమానికి , మాజీ రైతుబంధు అధ్యక్షుడు,ఇర్రి రమణారెడ్డి,బచ్చన్నపేట, సీనియర్ నాయకులుకృష్ణంరాజు, పరిదే సత్తయ్య, పాల చేర్మెన్ సి హెచ్ దేవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శిఇండ్ల భూపాల్, బాల్దే సిద్దులు, ఎంవెంకట్ రెడ్డి, ఉప్పల గాలయ్య, ధర్మ శ్రావణ్ కుమారరెడ్డి, మోత్కుపల్లి వేణు, ఎం రాజిరెడ్డి ,గోళన మల్లయ్య, ఇండ్ల రాజు, గడ్డం నరేష్, ఏ సిద్ధయ్య, కె ప్రభాకర్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీ తో గోదావరి నది కరకట్ట నిర్మాణం ::రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

నూతన టెక్నాలజీతో గోదావరి నది కరకట్ట నిర్మాణం జరగబోతున్నదని,శాశ్వత ప్రాతిపదికన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభి వృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభి వృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజ లతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులతో గోదావరి నది కరకట్ట నిర్మాణ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కరకట్ట జాప్యం జరిగిందని ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు వరద ప్రభావానికి కరకట్టకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా అధునాతన నూతన టెక్నాలజీ తో జియో ట్యూబ్స్, టెక్నాలజీ తో డిజైన్లు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా కరకట్టకు తాత్కాలిక పనులు చేసిన వర్షాకాలం లో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది కానీ నూతన టెక్నాలజీ తో శాశ్వత ప్రాతిపది కన కరకట్ట నిర్మాణం జరుగుతుందని తెలిపారు.రామన్నగూడెం, మంగపేట కరకట్ట ను పరిశీలించి గ్రామాలు ముంపుకు గురి కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తుప్పు పట్టిన షట్టర్లను మరమ్మత్తు పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బాబా గీతే, నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు త్వరలోనే 2 లక్షల రుణమాఫీ : : రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి వర్యులు సీతక్క



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

రైతులకు త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగపేట మండల కేంద్రంలో నాబార్డ్ నిధులతో 10 గదులు, 10 షేటర్స్ తో కోటి 29 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు సేవ సహకార సంఘం కాంప్లెక్స్ భవనాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐటీడీఏ పీవో ప్రాజెక్ ఆఫీసర్ చిత్రా మిశ్రా లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం త్వరలోనే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా ప్రణాళికల సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు.రైతులు వ్యవసాయ రంగంలో ఎలాంటి సందేహాలు తలెత్తిన స్థానికంగా ఉండే వ్యవసాయ అధికారులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని పంట మార్పిడి పై అవగాహన పెంచుకోవాలని నకిలీ విత్తనాలను జిల్లాలో రాకుండా చూడాలని అన్నారు. మంగపేట కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి ప్రణాళికల సిద్ధం చేస్తామని, నూతనంగా నిర్మించిన రైతు సేవ సహకార సంఘం కాంప్లెక్స్ భవనం ఆవరణలో మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని మహిళా స్వయం సంఘాల ద్వారా మహిళలు ముందుకు రావాలని సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడినిచ్చే పంటలను సేద్యం చేయాలని వ్యవసాయంలో ఆధునికతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం మంత్రి , జిల్లా కలెక్టర్ కమలాపురం గ్రామంలోని రేయాన్స్ బిల్ట్ ఫ్యాక్టరీ పరిశ్రమను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ త్వరలోనే కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ పున ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని, ఫిన్ క్వెస్ట్ సంస్థ ద్వారా బిల్ట్ ఫ్యాక్టరీలోని పాత యంత్రాలు, పాత సామాను తొలగింపు పనులు జరుగుతున్నాయని , పాత మిషనరీ తొలగింపు విషయంలో జాప్యం చేయకుండా చూడాలని ఫిన్ క్వెస్ట్ సంస్థ , ప్రతినిధులకు సూచించారు. త్వరలో బిల్ట్ ఫ్యాక్టరీని పున ప్రారంభం చేసేందుకు ప్రత్యేకంగా ఐటీ శాఖ మంత్రి తో చర్చించడం జరిగిందని, ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దీని ద్వారా స్థానిక యువతకు , ఉపాధి అవకాశాలు లభిస్తా యని , మహిళలకు జీవనోపాధి దొరుకుతుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఏటూరు నాగారం ఏఎస్పి మహేష్ బాబా, డి సి ఓ సర్దార్ సింగ్ , రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్లు, సభ్యులు , ఫిన్ క్వెస్ట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ ద్వార ఒక ప్రాణం కాపాడిన ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, జమ్మికుంట నందు పర్లపెల్లి గ్రామానికి చెందిన దాదాపు 65 సంవత్సరాల వయసు గల వృద్ధురాలు అనారోగ్య సమస్యల కారణంగా జమ్మికుంట ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి రావడం జరిగింది. వచ్చిన 15 నిమిషాల సమయంలోనే ఆమెకి హార్ట్ స్ట్రోక్ రావడం జరిగింది. అది గమనించిన వారి కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్ సిబ్బందికి తెలియజేయడం జరిగింది.. వారు వెంటనే స్పదించి డాక్టర్ గారికి తెలియజేయడం జరిగింది డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఎం.డి. జనరల్ ఫిజీషియన్ గారు ఆ వృద్ధురాలికి %జూ=% చేయడం జరిగింది.. %జూ=% చేసిన వెంటనే ఆమె మళ్ళీ తిరిగి స్పృహలోకి వచ్చింది. పేషెంట్ బంధువులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గారికి మరియు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మండల కేంద్రంలో సర్వ సభ్య సమావేశం




ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి,ప్రజా సమస్యలను తెలుసుకొని,పరిష్కారం చేపట్టాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులకు సూచించారు.మండలానికి అంబులెన్స్ వచ్చే విధంగా కృషి చేస్తా నని హాస్పిటల్లో ఇద్దరు డాక్టర్లు ఉండే విధంగా చూస్తానని అంగడి బజార్ లో సిసి రోడ్ వేసే విధంగా కృషి చేస్తానని ఇసుక సమస్య లేకుండా అధికారులతో మాట్లాడి సమస్య లేకుండా చేసే బాధ్యత తీసుకుంటానని ఆయన అన్నారు కొత్త కాలనీలలో కరెంటు స్తంభాలు లైట్లు వెయ్యాలని అధికారులకు తెలిపారు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా అందరికీ వర్తించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు ఎమ్మెల్యే ఎంపీ ఇద్దరం కలిసి గ్రామాల అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా ఓదెల మండల సర్వసభ్య సమావేశం







ప్రజా గొంతుక ఓదెల :

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది ఎంపిటిసి లకు చివరి సమావేశం ఇది ఈ సమావేశంలో కొలనురు ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ,, పెద్దపల్లి జిల్లా కేంద్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న బస్సు డిపో ఏర్పాటు చేయాలేకపోవడం చేతగానితనానికి నిదర్శనం అని ఆయన ఆరోపించారు. అలాగే కొలనూరు వడ్ల కొనుగోలు కేంద్రంలో సంచికి రెండు కిలోల చొప్పున వడ్లు కటింగ్ చేశారని ఆరోపించినారు ఓదెల మండల కేంద్రంలో 10 సంవత్సరాలు ఉత్తమ ఉద్యోగిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎంపీడీవో సత్తయ్య ను ఎంపీపీ. వైస్ ఎంపీపీ జీల తిరుపతి .ఎంపీడీవో ఎంపీటీసీలు పూలమాల వేసి శాలువా ఘనంగా సత్కరించారు వెంకటేశ్వర స్వామి మెమొంటోతో ఘనంగా సన్మానించినారు ఎంపిటిసి లకు చివరి సమావేశం కావడంతో ఎంపీడీవో తిరుపతి ఎంపీపీ కూనారపు రేణుకాదేవి నీ ఎంపిటిసిలను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనారపు రేణుకా దేవి. ఎంపీడీవో తిరుపతి. తాసిల్దార్ యాకన్న. ఎంపీ ఓ భాస్కర్ .ఓదెల ఎంపిటిసి బోడకుంట లక్ష్మిచిన్న స్వామి . ఏ ఈ సమ్మిరెడ్డి. సూపరిండెంట్ ఘనుకోట శ్రీధర్. వెంకటేశ్వర్లు .ప్రసాద్. సతీష్. డాక్టర్ శభాష్ ఖాన్. సి అర్ పి ఓంకార్. ఎంపీటీసీలు. ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం ముల్కనాపల్లి ఆదివాసి గ్రామంలో దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. అశోక్ ఆధ్వర్యంలో, శుక్రవారం దుమ్ముగూడెం పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ముల్కనాపల్లి గ్రామాన్ని సందర్శించి, గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అవసరమైన దోమతెరలు, సోలార్ లైట్లు గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ బి. అశోక్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, లాంటి విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, దోమతెరలు వాడాలని ప్రజలకు సూచించారు. వర్షాకాలంలో వాగులు ప్రవహించేటప్పుడు జాగ్రత్త వహించాలని, ఎటువంటి అత్యవసర సమయాల్లోనైనా వైద్య సదుపాయాలు కావలసినప్పుడు పోలీసు వారిని సంప్రదించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమం లో దుమ్ముగూడెం ఎస్సై లు కేశవ్,గణేష్, పోలీసు సిబ్బంది శంకర్,పృథ్వీ, శివ,నరేంద్ర,నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి :: రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారుశుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా లతో కలిసి ఏటూరు నాగారం ఆకులవారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం పరిశీలించి , విద్యార్థులతో అల్పాహారం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించా లని, ఆహారం సరిగా ఉంటే విద్యార్థులు చదువు పై దృష్టి పెడతారని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు చదువు తో పాటు క్రీడలు , సాంస్కృతిక కార్యక్ర మాలు, స్కిల్ డెవలప్మెంట్ తగతులపై ఆసక్తి కనబర్చాల ని, విద్యార్థులకు సూచించారు.జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, జీవిత లక్ష్యాలను ఎంచుకోవా లని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పౌష్టిక ఆహారం అందించడం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బాబా గీతే , ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఏ టి డబ్ల్యూ ఓ దేశిరం , ఇతర అధికారులు పాలోన్నారు.

## మౌళిక వసతుల కల్పన పెద్దపేట..



ఎమ్మెల్యే విజయరమణ రావు..
ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం 19,34 వార్డుల్లో శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణ రావు మున్సిపల్, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,,పెద్దపల్లి పట్టణంలో త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. రానున్న వారం, పదిహేను రోజుల్లో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దాదాపు రూ. 30 కోట్ల పైచిలుకు నిధులు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల కోసం జూన్ నుండి జులై మొదటి వారంలో టెండర్లను పిలిచి ఆగస్టు మొదటి వారంలోనే పనులు మొదలు చేసేలా కృషి చేస్తామని అన్నారు. అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేసి, త్రాగు నీటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు పెద్దపల్లి పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీకి నివాళులు అర్పించిన ఎంపీ రవిచంద్ర

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్/ఢిల్లీ



స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీ.వీ.నర్సింహారావు 104వ జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావులు ఢిల్లీలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పీవీ దేశానికి చేసిన సేవల్ని గుర్తు చేసుకున్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి



నల్గొండ జిల్లా కళాకారులు అందరూ కలిసి నల్గొండ లోని యస్.బి.ఆర్ ఫంక్షన్ హాల్లో కళాకారుల ముఖ్య సమావేశం జరుపుకోవడం జరిగింది అదేవిధంగా కళాకారులు ప్రభుత్వాని డిమాండ్, చేస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సాధించుకుందాం అని కళాకారులు సభలో ఉద్ఘాటించి మాట్లాడారు. ఈ కార్యక్రమం అనంతరం .కళాకారుల కోరిక మేరకు, తెలంగాణ ఉద్యమ కళాకారులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపుమేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు కళాకారుల కి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు, తెలంగాణ ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపేట మండలంలో నక్కల్ గండి ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన నల్లగొండ జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక జూన్ 28 డివిజన్ ప్రతినిధి దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలో నక్కలగండి ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన నల్లగొండ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ చందంపేట మండలం ఎంపీపీ శ్రీమతి నూన్సవత్ పార్వతీ చందు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి గౌరవనీయులు కలెక్టర్ మండలంలో భూసమస్యను రోడ్డు సమస్యను వివరించడం జరిగింది కలెక్టర్ ఎస్పీ శాలువాతో సత్కరించడం జరిగింది

# డిండి ప్రాజెక్టు నుండి నీటి విడుదల

**ప్రజా గొంతుక ప్రతినిధి/డిండి:**

డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి ఆయకట్ట ప్రాంతాలకు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, ప్రాజెక్టు అధికారి ఈ ఈ శ్రీధర్ రావు తో కలిసి నీటిని విడుదల చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూవరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీపై ఇప్పటికే కేబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు.వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ విధానమని.సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే,రేవంత్ రెడ్డిఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం 11డిసెంబర్ 2018 వరకు కటాఫ్ తేదీతో రుణమాఫీ చేసింది.మా ప్రభుత్వం 12డిసెంబర్ 2018 నుంచి 9డిసెంబర్ 2023 మధ్యకాలంలో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయడం చాలా సంతోషకరమైన విషయం అనిరుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరమవుతోంది. అయినప్పటికీ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించింది.రైతు భరోసాపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి.రోడ్లు, కొండలు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు, ధనికులకు రైతు భరోసా ఇస్తున్నారని చర్చ జరుగుతోంది.అందుకే రైతు భరోసాను పారదర్శకంగా అందించేందుకు, నిజమైన రైతులకు భరోసాను అందించేందుకు ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించడం జరిగింది.జూలై 15లోగా కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది.ఈ నివేదికను శాసనసభలో పవేశపెట్టి అందరి సూచనలతో పారదర్శకంగా రైతు భరోసా అమలు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ బచ్చన్నపేట మండలం

మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు భారత దేశానికి చేసిన సేవలు మరవలేనివని కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పీవీ నరసింహారావు 103వ జయంతి బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులనాయకుల తో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నర్సింహారావు చేసిన సంస్కరణలు,ఆయన పాలన దక్షత పై కొనియాడారు. మైనార్టీ లో వున్న ప్రభుత్వాన్ని నడిపిన దమ్మున్న వ్యక్తి పీవీ నరసింహారావు అని గుర్తు చేశారు. పీవీ నరసింహారావు మనందరికీ ఆదర్శం అని, పీవీ అంటే ప్రపంచం మొత్తంలో అపరమేధావని కొనియాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, గిద్దెల రమేష్,నారాయణరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, మహాత్మ చారి, అల్వాల రమేష్ ,గంగరబోయిన మహేందర్, కర్రె నరేష్ , సిద్దులు, కంతం కరుణాకర్ , అఖిల్, అభి, మహిళ నాయకురాలు వేణు వందన తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 28/06**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణానికి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు ఒకచోట కూర్చొని వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ భవనం తోడ్పడుతుందని అన్నారు 10 లక్షల సి డి ఎఫ్ నిధులతోపాటు అదనంగా మరో 10 లక్షలు కేటాయించినట్లు స్పష్టం చేశారు అదేవిధంగా పత్తిపాక నుండి ప్రగతి సింగారం వెళ్లే రైతుల సౌకర్యార్థం 30 లక్షల నిధులతో కల్వర్టు నిర్మాణం చేపడతామని తెలిపారు. అంతేకాకుండా సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు అంబులెన్స్ ను త్వరలోనే మండల ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్ల చక్రపాణి చిట్టి రెడ్డి రాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, జంగారెడ్డి రేణిగుంట్ల సదయ్య,చేనేత సహకార సంఘం అధ్యక్షులు గుర్రం రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన వైస్ ఎంపీపీ



ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నారాయణపురం గ్రామం లో వైస్ ఎం పి పి కల్లూరి అనిల్ రెడ్డి, ఉప్పల గాలయ్య, ఇంటినుండి గోళన గౌరయ్య, ఇంటివరకు అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు, శంకుస్థాపన కార్యక్రమానికి , మాజీ రైతుబంధు అధ్యక్షుడు,ఇర్రి రమణారెడ్డి,బచ్చన్నపేట, సీనియర్ నాయకులుకృష్ణంరాజు, పరిదే సత్తయ్య, పాల చేర్మెన్ సి హెచ్ దేవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శిఇండ్ల భూపాల్, బాల్దే సిద్దులు, ఎంవెంకట్ రెడ్డి, ఉప్పల గాలయ్య, ధర్మ శ్రావణ్ కుమారరెడ్డి, మోత్కూపల్లి వేణు, ఎం రాజిరెడ్డి ,గోళన మల్లయ్య, ఇండ్ల రాజు, గడ్డం నరేష్, ఏ సిద్దయ్య, కె ప్రభాకర్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేసిన కొమ్మూరి




ప్రజా గొంతుక న్యూస్ /జనగామ

శుక్రవారం రోజున కొమురవెల్లి మండలం ఐనా పూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల యాదగిరి కుమారుడు శ్రీరాముల విజేందర్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరగగా సిద్దిపేట ఆసుపత్రిలో చికిత్స నిర్వహించడం జరిగింది. తర్వాత చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ చికిత్స చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బందుల కారణాల వలన వారి కుటుంబ పరిస్థితులను స్థానిక నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, గ్రామ అధ్యక్షుడు మల్లం బాలయ్య ద్వారా తెలుసుకున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రభుత్వం తరపున 80.000 రూపాయల ఎల్ఓసి ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కర్రొల్ల రాజు, శ్రీరాముల యాదగిరి పాల్గొన్నారు